# Envoys of three Nations present credentials to President of India

May 11, 2022

## భారత రాష్ట్రపతికి తమ నియామక ధృవపత్రాలను నివేదించిన మూడు దేశాల రాయబారులు

మే 11, 2022

స్లోవాక్ రిపబ్లిక్, రిపబ్లిక్ ఆఫ్ సూడాన్ మరియు నేపాల్‌కు చెందిన రాయబారుల నియామక ధృవపత్రాలను నేడు (మే 11, 2022) రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ ఆమోదించారు. నియామక ధృవపత్రాలను నివేదించిన వారు:

1. గౌరవనీయ శ్రీ రాబర్ట్ మాక్సియాన్, స్లోవాక్ రిపబ్లిక్ రాయబారి
2. గౌరవనీయ శ్రీ అబ్దల్లా ఒమర్ బషీర్ ఎల్హుసేన్, రిపబ్లిక్ ఆఫ్ సూడాన్ రాయబారి
3. గౌరవనీయ డా. శంకర్ ప్రసాద్ శర్మ, నేపాల్ రాయబారి

ధృవ పత్రాలను నివేదించిన అనంతరం, మూడు దేశాల రాయబారులతో రాష్ట్రపతి ప్రత్యేకంగా సంభాషించారు. తమ నిమామకాల పట్ల వారిని రాష్ట్రపతి అభినందించారు అలాగే ఆయా దేశాలతో భారత్‌కు ఉన్న సుహృద్భావ మరియు స్నేహపూర్వక సంబంధాలను ఇంకా వీటిలో ప్రతి దేశంతో కూడా భారత్ కొనసాగిస్తున్న బహుముఖ సంబంధాలను ఉద్ఘాటించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో విజయం సాధించాలని అలాగే వారి శ్రేయస్సు ఇంకా స్నేహపూర్వక ప్రజల పురోగతి మరియు సుసంపన్నతల కోసం కూడా ఆకాంక్షించారు.

రాయబారుల ద్వారా, ఆయా దేశాల నాయకత్వాలకు రాష్ట్రపతి తన వ్యక్తిగత అభినందనలను కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాయబారులు, భారత్‌తో తమ సంబంధాల బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేస్తామని తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

**న్యూఢిల్లీ**

**మే 11, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.